# నేటి నుంచి ఐపీఓలోకి ఎన్ఆర్‌టీ

బెంగళూరు, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): నాలెడ్జ్ రియాలిటీ ట్రస్టు (ఎన్ఆర్‌టీ) రూ.4,800 కోట్ల లక్ష్యంతో పబ్లిక్ఇష్యూను మంగళవారం నుంచి అమలులోకి వస్తున్నట్టు ప్రకటించారు. ఒక యూనిట్ 95-100 రూపాయలదాకా నిర్ణయించామని, ఈనెల 7న గురువారంతో బిడ్ ముగియనుందని సత్వ గ్రూప్ ఎండీ బిజయ్ అగర్వాల్ ప్రకటించారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్లాక్‌స్టోన్ సీనియర్ ఫౌండర్ డైరెక్టర్ అశిష్‌మెహతా మాట్లాడుతూ సత్వతో సుదీర్ఘకాల భాగస్వామిగా ఎన్ఆర్‌టిని ప్రారంభించేందుకు సంతోషంగా ఉందన్నారు. దేశంలో అతిపెద్ద ఆఫీస్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు.